# ప్రణయ రాగవాహిని..చెలీ..వసంతమోహిని

**చిత్రం: మాయా మశ్చీంద్ర (1975)**

**పాడినవారు: S P బాలు, P సుశీల**

**గీతరచయిత: C నారాయణరెడ్డి**

**సంగీతం: సత్యం**

---

**పల్లవి:**

ప్రణయ రాగవాహిని..

చెలీ.. వసంతమోహిని..

ప్రణయ రాగవాహిని..

చెలీ.. వసంతమోహిని..

మదిలో ఏవో సుధలే కురిసే

మధుర మధుర యామినీ..

ప్రణయ రాగజీవనా..

ప్రియా.. వసంతమోహనా..

**చరణం 1:**

మలయ పవన మాలికలు చెలియా పలికే ఏమని??

మలయ పవన మాలికలు చెలియా పలికే ఏమని??

పొదరింట లేడు.. పూవింటి వాడు..

పొదరింట లేడు.. పూవింటి వాడు..

ఎదురుగా వున్నాడనీ!!

ప్రణయ రాగవాహిని..

చెలీ.. వసంతమోహిని..

**<u>చరణం 2:</u>**

లలిత శారద చంద్రికలు.. అలలై పాడేను ఏమనీ??

లలిత శారద చంద్రికలు.. అలలై పాడేను ఏమనీ??

పదునారు కళలా.. పరువాల సిరులా

పదునారు కళలా.. పరువాల సిరులా

పసిడి బొమ్మవు నీవనీ!!

ప్రణయ రాగవాహిని..

చెలీ.. వసంతమోహిని..

మదిలో ఏవో సుధలే కురిసే

మధుర మధుర యామినీ..

ప్రణయ రాగజీవనా..

ప్రియా.. వసంతమోహనా..